నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,10 ఆగస్టు 2024

సినీ హీరోల అభిమానులు సేవా కార్యక్రమాలు చేపట్టాలి

అంబాజీపేట, మేజర్ న్యూస్ : సందేశాత్మక చిత్రాలలో నటించడమే కాకుండా, నిజ జీవితంలో ప్రజా సేవ చేస్తున్న సూపర్ స్టార్ మహేష్ బాబును ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలు అన్నారు. ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసంశెట్టి సుభాష్ అన్నారు. అంబాజీపేటలో మహేష్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మహేష్ బాబు పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రజలకు, సమాజానికి, మార్గదర్శిగా నిలవడమే కాకుండా 3వేల మందికి పైగా హార్ట్ ఆపరేషన్లు చేయించిన సూపర్ స్టార్ హీరో మహేష్ బాబు అందరికి ఆదర్శ ప్రాయుడిగా నిలిచాడన్నారు. అనంతరం మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు దొమ్మేటి రవికిరణ్, ఉపాధ్యక్షుడు పితాని జయకృష్ణ, కార్యదర్శి పితాని మహేష్, జాయింట్ సెక్రటరీ వాసంశెట్టి సాయి, ఇన్చార్జిలు మామిడిశెట్టి నానిల ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, 150 మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు, భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. అంతకుముందు కేకును కట్చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి,శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, గంధం పల్లంరాజు, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, విత్తనాల ఇంద్రశేఖర్, వాసంశెట్టి చినబాబు, దొమ్మేటి సత్యమోహన్, గుత్తుల చంటి, దొమ్మేటి రామారావు, నాగాబత్తుల సుబ్బారావు, రవణం రాము, అరిగెల సూరిబాబు, కొప్పినీడి ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో నకిలీ డీజిల్ దందా జోరుగా సాగుతోంది.. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటడంతో అక్రమార్కుల కన్ను నకిలీ డీజిల్ వ్యాపారంపైపడి చీకటి దందాకు తెర లేపారు.కొంతమందిపోలీసులు,వివిధశాఖలఅధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ దందాకు సహకరిస్తుండటంతో అంతా కలియుగ దైవం నల్లమడు శ్రీనివాస మాయగా మారిందట. రాత్రి పగలు తేడా లేకుండా అడ్డుఅదుపు లేకుండా నకిలీ డీజిల్ దంగా సాగిస్తూ... రహస్యంగా కొన్ని ప్రాంతంలో బ్లెండింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేసి,ఉత్పత్తి యూనిట్‌లకు పైపులు, మోటారుతో కలిపి భారీ స్థాయిలో నకిలీ డీజిల్ తయారు చేస్తున్నాడు ఈ కేటుగాడు. చవకైన ఫర్నేస్ ఆయిల్, బెస్ ఆయిల్, రిలయన్స్ నుంచి వచ్చే లైట్ డెన్సిటీ ఆయిల్‌కి రసాయన రంగులను కలిపి నకిలీ డీజిల్‌ను తయారు చేస్తున్నారట. అక్కడనుంచి ఇలా తయారైన నకిలీ డీజిల్ ను ట్యాంకుల ద్వారా కావల్సిన ప్రాంతాలకు తరలిస్తూ పెట్రోల్ బంకులకు విక్రయిస్తున్నారు. పేరున్న పెట్రోల్ కంపెనీ అధికారులతో ఈ మాయ గాడు మిలాఖత్ అయ్యాడట. దీంతో ఆటో మిషన్ ఆపేసి పేరున్న కంపనీల అధికారుల సహకారంతో పెట్రోల్‌బంకుల్లోయధేచ్ఛగా ఈ నకిలీ డీజిల్‌తో వ్యాపారం సాగిస్తూ రూ. కోట్లు నెలనెలా ఆర్జిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ప్రధానం గా నగరాల్లో ఎక్కువగా ఈ చీకటి దందా విస్తరించిందని చెబుతు న్నారు. ఎక్కడో ఎటువంటి అనుమ తులు లేని పామ్ ఫూట్ నుంచి ఆయిల్ తీసే ఫ్యాక్టరీని పెట్టాడు. ఈ ఫ్యాక్టరీకి పొల్యూషన్ బోర్డు అధికారుల నుంచి గానీ,ఫ్యాక్టరీస్ ఇనస్పెక్టర్‌అధికారుల నుంచి గానీ ఆపరేషన్ అనుమతులు లేవు.

లేబర్ లైసెన్స్ గాని, పిఎఫ్ కార్యాలయ అధికారుల అనుమతులు గాని అంతా మాయ చేసి మోసంతో ఎటువంటి అనుమతులు లేకపోయినా దొంగ వ్యాపారం చేస్తున్నట్లు చెబుతున్నారు. డి ఆర్ ఐ అధికారులు వలవేసి ఇతగాడిని పట్టుకున్న పీకేది ఏమీ లేదని అందరితో అంటాడట. ఇతగాడు చాలామంది అధికారులకు మాత్రం నెలనెల లక్షల్లో డబ్బులు ఇస్తున్నామని మమ్మల్ని ఆపేది ఎవరని బహిరంగంగానే సవాల్ విసురుతున్నాడట... పోలీసులు ఇతగాడి జోలికి రావడానికే హడలిపోతారట.. హైదరాబాద్ కేంద్రంగా ఆటోనగర్‌లో చీకటి దందా వ్యవహారం నడుపుతూ.. ఇక్కడ అంతా మాయ చేస్తూ నకిలీ డీజిల్ దందా నడిపిస్తూ పెట్రోల్ బంకుల్లో యధేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్న ఈ కేటుగాడి చీకటి దందాపై ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- ఏలూరు జిల్లాలో ఫ్యాక్టరీ యూనిట్ అంతా మాయ
- సింగిల్ విండో ఎస్టాబ్లిష్మెంట్ అనుమతులే అనుమతులట..!
- ఆపరేషన్ అనుమతులు లేకుండా మాయ మోసాలు..
- పొల్యూషన్, ఫ్యాక్టరీస్, లేబర్ లైసెన్స్‌లు పిఎఫ్ తదితర శాఖల అనుమతులు నిల్
- యధేచ్ఛగా పెద్ద కంపెనీల పేట్రోల్ బంకుల్లో నకిలీ డీజల్ దందా
- రాష్ట్రంలోని సముద్రతీర మత్స్యకార ప్రాంతాలే టార్గెట్
- నిత్యం పదుల సంఖ్యలో నకిలీ డీజిల్ లారీలు తరలింపు
- ఆంధ్రా ,తెలంగాణలలో రెండు రకాల జిఎస్‌టీలు.. రూ కోట్ల వ్యాపారం లావాదేవీలు
- డిఆర్ఐకి చిక్కినా చీకటి దందా ఆగలేదు
- పోలీసులకు పెద్దయెత్తున లక్షల్లో నెలవారీలట..!
- ఇతర శాఖల అధికారులకు అదే తీరట

- మిగతా 2 లో..

పేద మహిళలు, విద్యార్థులకు చీరలు, దుప్పట్లు పంపిణీ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లూరి జిల్లా రంపచోడవరం చర్చిస్ ఆఫ్ క్రైస్ట్, లెనోవా విద్యా సంస్థల అధినేత డా.బి.జాన్ రత్నం పేద గిరిజన మహిళలు, విద్యార్థులకు చీరలు, దుప్పట్లు శుక్రవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జాన్ రత్నం మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయన్నారు. అలాగే ఎన్నో ఏళ్ళుగా ఈ గిరిజన ప్రాంతంలో చర్చిస్ఆఫ్ క్రైస్ట్ తరపున పలు రకాలుగా సేవలు అందించటం జరిగిందన్నారు. రంపచోడవరంలో స్థాపించిన లెనోరా విద్యాసంస్థలు,ఆసుపత్రి ద్వారా ఎంతో మందికి విద్యా, వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. లెనోరా ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఇందింజాన్‌రత్నం,విద్యాసంస్థలఅధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య సేవలకు అంబులెన్స్ ప్రారంభం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య సేవలు అందించేందుకు వీలుగా ఒక అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. రంపచోడవరంలో శుక్రవారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ ఈ మేరకు అంబులెన్స్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంపచోడవరంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మెల్యే శిరీష దేవి, విజయ్ భాస్కర్ నియోజకవర్గం ప్రజల కోసం ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను రంపచోడవరం లోని 7 ఆదివాసీ తెగలకు చెందిన కులపెద్దలతో రిబ్బన్ కట్ చేసి అంబులెన్స్ ను ప్రారంభించారు. అనంతరం స్థానిక ఐటీడీఏ కార్యాలయం వరకు ఆదివాసీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి గత కొంతకాలంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఎమ్మెల్యే శిరీష దేవి, విజయ భాస్కర్ ను ఏడు గిరిజన తెగలకు సంబంధించిన నాయకులు సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ రంపచోడవరంలో ప్రారంభించిన అంబులెన్స్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గ ప్రజలు వైద్యం నిమిత్తం సుదూర ప్రాంతాలు రాజమండ్రి, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఎవరైనా మరణిస్తే అక్కడి నుంచి వారిని వారి స్వగ్రామానికి తరలించే క్రమంలో ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులో లేని సమయంలో ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే శిరీష దేవి అంబులెన్స్ కు సంప్రదించు ఫోన్ నెంబర్లు: 08864 242499, సెల్ 94909 64550 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సురేష్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి పి.మోహన్, యూత్ నాయకులు వెంకన్న, మహిళా అధ్యక్షురాలు వై. నిరంజనీ దేవి, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, సలాది బాపిరాజు,రంపచోడవరం బిజెపి నాయకులు చోళ్ళ బొజ్జిరెడ్డి, తుర్రం బాబురావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్, కాకి స్వామి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏజెన్సీలోని ఆదివాసి గూడెలలో రెపరెపలాడుతున్న ఆదివాసి జెండా



ఎటపాక,మేజర్‌న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో కృష్ణవరం పంచాయతీలోని గొందిరాజుపేట గ్రామంలో ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసి యూత్ లీడర్ గొంది నరేంద్ర కుమార్ ఆదివాసి జెండాను ఎగరవేశారు. గొంది నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆదివాసులందరూ మన హక్కులు, జీవోలు కాపాడుకోవాలని తెలిపారు. అదేవిధంగా చాలామంది ఆదివాసులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావడం జరిగింది, భవిష్యత్తులో మన సాంస్కృతి, సాంప్రదాయాలు రాబోయే తరాలకు తెలియజేసి ఆదివాసి జాతి గౌరవాన్ని కాపాడాలి అని తెలిపారు. ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన హామీలను నిలబెట్టి గిరిజనులకు 100% ఉద్యోగాలు రావాలన్న జీవో నెంబర్ 3 పటిష్టంగా అమలు చేయాలి. పోలవరం ప్రాజెక్టు వలన ఎక్కువ శాతం ఆదివాసి గిరిజనులు ముంపుకు నష్టపోతున్నారు, కూటమి ప్రభుత్వాధికారం వస్తే ఆర్ & ఆర్ మరియు భూమికి ప్యాకేజీ నష్టపోయిన ప్రతి కుటుంబాలకు ఇస్తామని హామీ ఇచ్చారు, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంగాల గోపాలరావు, గొంది చిన్న శ్రీనివాసరావు, చిచ్చడి రామారావు, మాజీ సర్పంచ్ పాపారావు, కారం జయమ్మ, అరవింద్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం తాహసిల్దార్‌గా టి.రాజరాజేశ్వరరావు

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : ఆత్రేయపురం తహసిల్దార్‌గా శుక్రవారం టి.రాజరాజేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. మండపేట తాహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రాజరాజేశ్వరరావును బదిలీల్లో భాగంగా ఆత్రేయపురం తాహసిల్దార్‌గా నియవిస్తూ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దార్ రాజరాజేశ్వరరావును కార్యాలయ సిబ్బంది, గ్రామ విఆర్వోలు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

జెఎన్టీయుకెలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె కాకినాడ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం సెనేట్ హాలు నందు ఎస్సీ, ఎస్టీ లైజన్ సెల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథిగా ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ఎం.శ్రీనివాస్, అతిథులుగా రెక్టార్ప్రొ.కెవి.రమణ,ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావులు వేదికనలంకరించారు. కార్యక్రమానికి జెఎన్‌టియుకె ఎస్సీ, ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ ఎం.కుమారస్వామి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని రెండు గిరిజన గ్రామాలను యూనివర్శిటీ తరపున దత్తత తీసుకుని అక్కడి పిల్లలను, పెద్దలను అక్షరాస్యులుగా తీరిదిద్దేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఇంజనీరింగ్ సబ్జెక్ట్‌లలో పర్యావరణ శాస్త్రం కూడా ఉందని, ఈ సబ్జెక్ట్‌లో భాగంగా విద్యార్థులు గిరిజన ప్రాంతాలలో క్షేత్ర సందర్శనకు వెళ్లి అక్కడి పిల్లలతో మమేకం కావాలన్నారు. విద్యార్థిగా మీ జ్ఞానాన్ని తర్వాత తరానికి అందించినపుడే మీరు విద్యావంతులవుతారన్నారు.

గౌరవ అతిథి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ నాగరిక ప్రపంచానికి దూరంగా కొండకోనల్లో జీవనం సాగించే ఆదివాసులు ప్రపంచవ్యాప్తంగా ఎందరో ఉన్నారన్నారు. అడవులు, ప్రకృతి పరిరక్షణలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రపంచీకరణ కారణంగా ఆదివాసుల జీవితాలు తీవ్ర ఒడుదొడుకులకు గురవుతున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా 90దేశాలలో 50కోట్ల మంది ఆదివాసీలు నివసిస్తున్నారని, మన దేశ జనాభాలో సుమారు 9శాతం వీరే ఉన్నారన్నారు. ఆదివాసీల సంస్కృతిని, గిరిజన ప్రాంతాలను, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించి ప్రకృతిని కాపాడాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా భిన్న సంస్కృతులు ఉన్నాయని, ప్రతీ సంస్కృతీ పరిరక్షింపబడాలని సూచించారు. అందులో భాగంగానే ఆదివాసీ సంస్కృతిని కాపాడేందుకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా క్యాంపస్‌లోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఓఎస్‌డి ప్రొ. డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు ప్రొ. బి.బాలకృష్ణ, ప్రొ.ఏ.ఎం.ప్రసాద్, ప్రొ. బి.టి.కృష్ణ, ప్రొ.ఏ.స్వర్ణకుమారి, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. యు.వి.రత్నకుమారి,అధ్యాపకులు,నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లు దుర్వినియోగం

- అనర్హులకు పెన్షన్ మంజూరు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పట్టణ పరిధి దేవి నగరం ఈ బీసీ కాలనీ రైల్వే స్టేషన్ కోకిల వాణి ఆసుపత్రి వీధి తదితర ప్రాంతాలలో అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కాకినాడ, తుని ప్రభుత్వ ఆసుపత్రులలో రూ.20 వేలకి నకిలీ వికలాంగుల సర్టిఫికెట్ పొంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు కేటాయించిన ప్రభుత్వ నిధులను దొడ్డి దారిన కొల్లగొడుతున్నారని వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉలవశెట్టి శ్రీను ఆరోపించారు. నకిలీ సర్టిఫికెట్ల ద్వారా వికలాంగులకు ప్రభుత్వం కేటాయించిన నిధులను అక్రమంగా పొందడం దారుణం అన్నారు. దీని కారణంగా అర్హులైన వికలాంగులకు ప్రభుత్వం నుంచి సరైన సహకారం అందటం లేదన్నారు. వికలాంగుల కోటాలో అన్యాయం జరుగుతుందన్నారు. తుని, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రులలో నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లు అనర్హులు పొందుతూ అర్హులైన వికలాంగులకు వెన్నుపోటు పొడుస్తున్నారని ఉలవశెట్టి శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు.

వికలాంగుడంటే మంచానికి, వీల్ చైర్‌కి పరిమితమై అవయవాలు పూర్తిగా పట్టు కోల్పోయిన వ్యక్తులు వికలాంగులుగా డాక్టర్లు పరిగణించాలి, అలా కాకుండా కాకినాడ, తుని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులకు ముడుపులు చెల్లిస్తే అనర్హులకైనా నకిలీ వికలాంగుల సర్టిఫికెట్ కట్టబెడతారని కాకినాడ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉలవ శెట్టి శ్రీనివాసు ఆందోళన వ్యక్తం చేస్తూ దీనిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ప్రత్యేక దృష్టి నిలిపి నకిలీ వికలాంగుల సర్టిఫికెట్ మంజూరు చేసినటువంటి వైద్యులను, నకిలీ సర్టిఫికెట్ సంపాదించి దొడ్డిదారిన వికలాంగుల సొమ్మును దోచుకుంటున్న అక్రమార్కుల పైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

కొవ్వూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారిగా జి.దేవకుమార్

కొవ్వూరు, మేజర్‌న్యూస్ : కొవ్వూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారిగా జి. దేవకుమార్ శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయవాడ సిఐడి నుండి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. డీఎస్పీగా దేవకుమార్‌కు ఇది మొదటి పోస్టింగ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వూరు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటా నన్నారు. గంజాయి మత్తు పదార్థాల అమ్మకాలపై ఉక్కు పాదం మోపుతానని అన్నారు. గంజాయి అమ్మిన కొన్న నెరవేనని అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా యుటీజింగ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యువత చెడు వ్యసనాలకు లోన్ అవ్వద్దు అని అన్నారు. రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులను గురిచేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పీని పలువురు సీఐలు, ఎస్సైలు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కొవ్వూరు పట్టణ సిఐగా పి.విశ్వం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు పట్టణ సిఐగా పి.విశ్వం శుక్రవారం నాడు పట్టణ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఈయన ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై కొవ్వూరు విచ్చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. గంజాయి, దొంగతనాలు అరికట్టడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రాత్రి వేళలో పూర్తి గస్తిని ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు.

ఖండవల్లి హై స్కూల్ విద్యా కమిటీ ఎన్నిక

పెరవలి, మేజర్ న్యూస్ : ఖండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల నియామకం కొరకు ఆగస్టు 8వ తేదీ గురువారం ఎన్నికల నిర్వహించడం జరిగింది. ఎన్నికల్లో భాగంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను ఎన్నుకొని తద్వారా చైర్మన్ గా బీర శ్రీనివాస్ ని మరియు వైస్ చైర్మన్‌గా కర్రి లక్ష్మి రమాదేవిని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన సభ్యులను కమిటీ వారికి మాజీ డిసిఎంఎస్ చైర్మన్ భూపతిరాజు రవివర్మ, పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ(శ్రీను), సర్పంచ్ పులిదిండి నాగరాజుఅభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కడలి సత్యనారయణ,జనసేన గ్రామ అధ్యక్షులు అడ్డగళ్ళ సత్తిబాబు, రెడ్డి సత్యనారయణ, మంగం రామరావు, బీర వెంకటేష్, చింతా ఏడుకొండలు, గుమ్మడి వెంకటేశ్వరరావు, చల్లా రాంబాబు, కవులురి సాయి, రెడ్డి పార్థసారథి, యర్రంశెట్టి సత్తిబాబు, మైపాల జగదీష్ మరియు తెలుగుదేశం, జనసేన పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన తెగలు కలిసికట్టుగా 'గిరిజనాభివృద్ధి'కి పాటుపడాలి

- ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

రంపచోడవరం,మేజర్న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గిరిజన తెగలు కలిసికట్టుగా గిరిజనాభివృద్ధికి పాటుపడాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. ఏజెన్సీలోని అన్ని గిరిజన తెగలతో ప్రపంచ ఆదివాసిదినోత్సవంఘనంగానిర్వహించడం జరిగిందని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. శుక్రవారంస్థానిక ఐటీడీఏ ప్రాంగణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అన్ని గిరిజన తెగలతో కలిసి ఘనంగా నిర్వహించారు. రంపచోడవరం శాసనసభ్యురాలుమిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్యస్.ప్రశాంత్ కుమార్ కలిసి ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రపంచఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని ఏడిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు పరిశీలించారు. అదేవిధంగా ఏజెన్సీలోని ఏడుగిరిజనతెగలకు సంబంధించిన సంస్కృతిక సాంప్రదాయాల స్టాళ్లను పరిశీలించారు. అదేవిధంగా పవర్ విడర్ స్టాల్ ను, జిసిసి స్టాల్ ను, ఐసిడిఎస్ స్టాల్‌ను, ఇరిగేషన్ శాఖ స్టాల్, ప్రత్యేక మెడికల్ క్యాంపును,హార్టికల్చర్‌స్టాల్‌ను శాసనసభ్యులు, ప్రాజెక్ట్ అధికారి, రంపచోడవరం సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. అనంతరం ఐటీడీఏ సమావేశం హాల్లో ప్రపంచఆదివాసిదినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అన్ని గిరిజన తెగలు కలిసికట్టుగా ఏజెన్సీ అభివృద్ధికి పాటుపడాలనిఅన్నారు. ప్రపంచంలోని ఆదివాసులుఅందరి కోసం ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9వతారీఖునగతంలోప్రకటించడం జరిగిందని, అదేవిధంగా ఆదివాసులందరూకలిసికట్టుగా ఉండే విధంగా ఈరోజు పండగ రోజు అని ఆమె అన్నారు. మన దేశం కోసం మన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన తెగల అందరూ కలిసికట్టుగా బ్రిటిష్ వారిపై పోరాడి మన దేశానికి స్వతంత్రం తీసుకురావడం జరిగిందని అదేవిధంగాగిరిజనులందరూ కలిసికట్టుగా ఉండాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని గిరిజన తెగలకుసంబంధించినబాలబాలికలుమంచి చదువులు చదివి కేంద్ర రాష్ట్ర స్థాయిలో ఉద్యోగాలు పొందే విధంగా పిల్లలందరినీ బాగా చదివించాలని ఆమె అన్నారు. గిరిజనుల కోసం ఏర్పాటుచేసిన జీవో నెంబర్ 3 మళ్లీ పునరుద్ధరించే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేయుచున్న పథకాలు ప్రతి లబ్ధిదారులకు అందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని ఏడు తెగల గిరిజనులుకలిసికట్టుగా ఉండిమనగ్రామాలలోమౌలిక సదుపాయాలు లేని గ్రామాలను గుర్తించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆమె అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడు తూ ఏజెన్సీలోని గిరిజన సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలో ఏడు తెగల గిరిజనులు ఈ ప్రాంత అభివృద్ధి చెందే విధంగా కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏడు తెగలతో ఈ ప్రాంత అభివృద్ధి చిందే విధంగా అన్ని గిరిజన తెగలతో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వచ్చే సంవత్సరం ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఇంకా ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు గిరిజనులకు అందుబాటులో ఉంటూ అదేవిధంగా గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ అన్ని గిరిజన తెగలు కలిసికట్టుగా ఉండి ఐటీడీఏ ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలప్రకారంగిరిజనసమస్యలుపరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. 2024వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని అందుకు అన్ని గిరిజన తెగలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. 1/70 చట్టం పక్కాగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని గిరిజన భూములు నిబంధన ప్రకారం మ్యూటేషన్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నేషనల్ హైవే 516ఇలో రోడ్డు కిరువైపులా భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోనిమారుమూల గ్రామాలలో సెల్ టవర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజనులకు వైద్యసేవలుసకాలంలోఅందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఏజెన్సీలోని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చదువులు, భోజనంతోపాటు ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల గ్రామాల గిరిజనుల డోలిమోతల నిర్మూలనచేయాలని అదేవిధంగా మారేడుమిల్లి మండలంలోని మద్దివీడు నుండి వేటుకూరు గ్రామాల మధ్యలో సుమారు 8 కిలోమీటర్ల రోడ్డు ఫారెస్ట్ క్లియరెన్స్ మంజూరు చేసి రోడ్డు పూర్తి చేయాలని ఆయనఅన్నారు.పాపికొండల అభయారణ్యం గురించి అసెంబ్లీలో చర్చ నిర్వహించాలని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు చిన్నంబాబు రమేష్ మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏడు తెగలకు ఐటీడీఏ ఒక తల్లిలాంటిది అనిఅదేవిధంగామన సమస్యలు పరిష్కరించే విధంగఐటీడీఏలోదరఖాస్తులు సమర్పించుకోవచ్చు అని ఆయన అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం గిరిజన సంఘాలన్నీ కలిసికట్టుగా నిర్వహించుకోవడం వలన మన గిరిజనుల ఉనికి కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. అదేవిధంగా మన గిరిజన ప్రాంత అభివృద్ధికి 7 తెగల గిరిజనులు పాటుపడాలని ఆయన అన్నారు. కంగల శ్రీనివాసరావు దొర, వెదుళ్ళ లచ్చిరెడ్డి, కత్తుల ఆది రెడ్డి, గొర్లె చిన్న నారాయణరావు. తీగల బాబురావు, వెన్నెల సోమయ్య తదితరులు గిరిజన ప్రాంత అభివృద్ధి గురించి అదేవిధంగా గిరిజన సమస్యలపై మాట్లాడడం జరిగింది. అనంతరం 7 గిరిజన తెగలకు సంబంధించిన పెద్దలను శాసనసభ్యులు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారు, సబ్ కలెక్టర్ వారు ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా సన్మానించడం జరిగింది.అదేవిధంగా రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, భర్త మఠం విజయభాస్కర్‌ను ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ ఏడు గిరిజన తెగలపెద్దలను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ పాఠశాల విద్యార్థి విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి, స్థానిక సర్పంచ్ మంగా బొజ్జయ్య, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి,సాయి,వి.ప్రసాద్,పండుదొర, ఎపిఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు, ఐటీడీఏ పరిపాలన అధికారి డిఎన్వి రమణ, జీసీసీ డిఎం జి.పార్వతీశ్వరరావు, పిహెచ్ఓచిట్టిబాబు,ఎపీడీలు జి.శ్రీని వాసరావు, ఎడియం&హెచ్ఓ జి.శిరీష,ఎ.శ్రీనివాసరావు, సిడిపిఓ సంధ్యారాణి, ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి, మండల వ్యవసాయ శాఖ అధికారి కింటుకూరు లక్ష్మణరావు, కృష్ణ జ్యోతి, పులి మెట్ల మోహన్, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేపే రోటరీ సెంట్రల్ ఫిజియెథెరపీ ప్రారంభం

కాకినాడ,మేజర్న్యూస్:కాకినాడ ఆగష్టు 9 రోటరి క్లబ్ ఆఫ్ కాకినాడ సెంట్రల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన పైడా వెంకటనా రాయణ సుశీలమ్మ రోటరీ సెంట్రల్ ఫిజియెథెరఫీ సెంటర్ ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం 12.18 నిమిషాలకు రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా॥ ఎమ్.వెంకటేశ్వర రావు ప్రారంభిస్తున్నారని ట్రస్టు కార్యదర్శి, బిల్డింగ్ ప్రాజెక్టు చైర్మన్ బొడా ఆనంద్ కుమార్ తెలిపారు. స్థానిక ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్ లోనున్న సత్యభాస్కరా స్కూల్ ప్రాంగణంలో ఈ నూతన భవనం నిర్మించడం జరిగిందన్నారు. ఈ ట్రస్టుకు చైర్మన్‌గా ప్రముఖఆడిటర్‌సీనియర్‌రోటేరియన్ కె.వి.వి.బి. శర్మ వ్యవరిస్తున్నారని తెలిపారు.ఈకార్యక్రమంలోగౌరవ అతిథులుగా పాస్టు డిస్ట్రిక్ట్ గవర్నర్లు కె.వి.యస్.ఆంజనేయమూర్తి, ఎల్.సత్య నారాయణ్ (టిక్కు), డా.డి.వి.ఆర్.పూషా, డా. ఎస్.వి.ఎస్.రావు, ఎమ్.వీరభద్రారెడ్డి (బాబి) ఎ.కె.ఎస్. భాస్కర్‌రామ్ విశ్వనాథమ్, రావూరి వి.సుబ్బారావు (దత్తా), డిస్ట్రిక్టు గవర్నర్ ఎలెక్టు డా. కళ్యాణ్ చక్రవర్తి, డిస్ట్రిక్టు గవర్నర్ నామినీ జి.శ్రీరామ్ తోపాటు ప్రత్యేక అతిథులుగా డా. పైడా రామకృష్ణ, పైడా వెంకట నారాయణ, పైడా శ్రీనివాస్, పైడా సోమేశ్వరరావు పద్మశ్రీ డా. శంకురాత్రి చంద్రశేఖర్ పాల్గొంటున్నారని తెలిపారు. ఫిజియెథెరపీ సెంటర్‌లో సుమారు 16 రకాల వైద్యసేవలు అందించబడతాయని అవి ఫిజియెథెరపీలో పక్షవాతం,వెన్నెముక,కాన్సర్,ఏ.సి.ఎల్,స్పోర్ట్స్,వెస్టిబ్యూలర్, నడుము నొప్పి, భుజంనొప్పి, ప్రీఅండ్‌పోస్ట్‌సర్జరీ,మోకాళ్లమార్పిడి, 60సం.లు దాటినపెద్దలకు,ప్రీఅండ్‌పోస్ట్‌ప్రెగ్నెన్సీవైద్యసేవలు అందించబడుతాయన్నారు. అదే విధంగా పాలియేటివ్ కేర్,మోకాలు నొప్పి, పెయిన్‌నివారణలలోకూడా వైద్యసేవలు అందించబడుతాయన్నారు.

పార్టీలకు అతీతంగా స్కూల్ మానిటరింగ్ కమిటీ ఎన్నికలు -ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం, మేజర్న్యూస్ : రాజకీయ పార్టీలకు అతీతంగా స్కూల్ మానిటరింగ్ కమిటీ ఎన్నికలు జరిగాయని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఆయన పి. గన్నవరంలోని క్యాంపు కార్యాలయం వద్దనిర్వహించినమీడియా సమావేశంలో మాట్లాడారు. స్కూల్ మానిటరింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులుగా నియమితులైన వారు పాఠశాలలఅభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలఅభివృద్ధికితనవంతు సహకారాన్ని అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ నడయాడిన పి.గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన పి. గన్నవరంలో గాని,లంకల గన్నవరంలో గాని అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరుతున్నట్లుతెలిపారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, నాయకులు మట్టపర్తి రామకృష్ణ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, మద్దా చంటిబాబు,వాసంశెట్టికుమార్,సంసానిపెద్దిరాజు,జాలెం శ్రీనివాస రాజా, బోనం బాబు, మొల్లేటి శ్రీను, సాధనాల జెడి, చుట్టగుళ్ళ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంత విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన ఎస్ఐ రఘునాథరావు

- వృద్ధులు,విద్యార్థులకు ఆహార పొట్లాలు అందజేత

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని బోనంగి పాలెం గ్రామంలో గిరిజన విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, భోజనం జడ్డంగి ఎస్ఐ రఘునాథరావు అందజేశారు. శుక్రవారంప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరిం చుకొని లోతట్టు గిరిజన ప్రాంతమైన గడుఓకుర్తి పంచాయతీ బోనంగి పాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, అలానే గ్రామంలో ఉన్న వృద్ధులకు భోజనం అందజేయడం జరిగింది. రంపచోడవరం అడిషనల్ ఎస్పీ,స్థానిక సీఐ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. తొలితగా గిరిజనులకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు సత్ ప్రవర్తన కలిగి క్రీడలతో పాటు, చదువుపై ఆసక్తి చూపి మెరుగైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగ్స్ పంపిణీ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్: రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు, బ్యాగ్స్ అందజేశారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ ఆర్. శిరీష చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు, బ్యాగ్స్ విద్యార్థులకుఅందజేయ పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు చదువుకు పాఠ్యపుస్తకాలు ఆటంకం కాకూడదని రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కళాశాలకు నోట్ బుక్కులు, బ్యాగ్స్ పంపించారని ప్రిన్సిపల్ శిరీష అన్నారు. విద్యార్థిని విద్యార్థులకుపాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడంతో తల్లిదండ్రులు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా కూనవరంలో ఆదివాసి దినోత్సవ వేడుకలు

కూనవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో టేకుల బోరు సెంటర్లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పాయం సత్యనారాయణ ఆవిష్కరించారు. ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బాబు బో ర్రయ్య అధ్యక్షతన మడివి రవితేజ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన హామీలను గిరిజనులకు 100% ఉద్యోగాలు రావాలన్నా జీవో నెంబర్ 3 పటిష్టంగా అమలు చేయాలి. పోలవరం ప్రాజెక్టు వలన ఎక్కువ శాతం ఆదివాసి గిరిజనులు ముంపునకు నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం వస్తే %=ఉ=% గాని భూమి ప్యాకేజీ గానీ నష్టపోయిన ప్రతి కుటుంబాలకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బాబు బోర్రయ్య మాట్లాడుతూ 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. దీనితో పాటు పోడు భూమ్ పట్టాలు 20 సంవత్సరాల పైబడి ఇంతవరకు గిరిజనులకు పట్టాలు హక్కు పత్రాలు ఇవ్వలేదు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోగా వ్యవసాయం చేయనీకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారు. ఇకనైనా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రపంచ ఆదివాసి దినోత్సవం 15 షెడ్యూల్ ఉన్న ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేసిన రోజునే ఆదివాసులు న్యాయం జరుగుతుందాని గిరిజన సంఘం మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు సోడే శంకర్, ఎంపీటీసీ కారం జయసుధ, ఎంపీటీసీ దర్శుల అమ్మాజీ, సర్పంచ్ మడకం నాగమణి సర్పంచ్ బొగ్గ వెంకమ్మ మాడెం బాబురావుతదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న నక్కల కాలువ వంతెన అప్రోచ్ రోడ్డు

- భయం భయంగా ముక్కామల గ్రామస్తుల ప్రయాణం

పెరవలి, మేజర్ న్యూస్ : ముక్కామల గ్రామం నుండి నల్లాకులవారి పాలెం గ్రామం వద్ద జాతీయ రహదారికి వెళ్లే బైపాస్ రహదారి పై నక్కల కాలవ వంతెన అప్రోచ్ రోడ్డు భారీ వర్షాలకు దెబ్బతింది. ఈ రహదారి గుండా ముక్కామల ఉమ్మడివారిపాలెం ఓదూరువారిపాలెం ముత్యాలవారిపాలెం గ్రామాల ప్రజలు ప్రతినిత్యం ఇతర ప్రాంతాలకు వెళుతూ ఈ వంతిన మీదుగా రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇటువైపు గ్రామాల ప్రజలు తణుకు వెళ్లాలంటే ఇదే దగ్గర దారి. అధిక వర్షాలు ఇంకా కురిస్తే ఏదైనా వాహనాలు కాలవలోనికి జారిపడే ప్రమాదం ఉంది. రాత్రి సమయాల్లో అనుకోని ప్రమాదాలు కూడా సంభవించవచ్చు అని గ్రామస్తులు భయపడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యకు తాతకాలికంగా రక్షణ చర్యలు చేపట్టి రాబోయే వేసవిలో కాలువలు కట్టివేసిన అనంతరం శాశ్వత పటిష్ట చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుచున్నారు.

నల్లమడు నకిలీ డీజిల్...ఓ కేటుగాడి చీకటి దందా

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

పెట్రోల్ బంకుల్లో నిలువు దోపిడీ జరుగుతోంది. అడ్డగోలుగా అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారు. అతి తక్కువ సమయంలో అపర కుబేరులుగా అవతరించాలని అక్రమ మార్గాలను అన్వేషిస్తున్నారు. అందినకాడికి వినియోగదారులను దోచేస్తున్నారు. ఇంత జరుగుతున్నా కంపెనీ అధికారులు గానీ, ప్రభుత్వ యంత్రాంగం గానీ అటుగా కన్నెత్తి చూడని దుస్థితి.కాసులను ఖజానాల్లో నింపుకుంటూ.. ప్రశ్నించినవారికి అమ్యామ్యాలు ముట్టజెబుతూ... ఎదిరించినవారికి దేహశుద్ధి చేస్తూ... తమ వ్యాపారాన్ని మూడు నకిలీ డీజిల్ ట్యాంకులు.. ఆరు బంకులుగా కొనసాగిస్తున్నారు. ఈ వ్యాపారానికి తిరుగులేదని కొత్త వ్యక్తులు సైతం ఈ రంగంలోకి దిగుతుండటం ఆశ్చర్యమేమీ కాదు. సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే విధంగా ముందు వరుసలో ఉండేది పెట్రోల్ బంకులేనని పలువురు చెప్పకనే చెబుతున్నారు. ప్రజలకు నిత్యం అత్యవసరంగా పెట్రోల్, డీజిల్ తప్పనిసరి. ఈ పెట్రోల్, డీజిల్ అమ్మే పెద్ద పెద్ద కంపెనీల బంకులు నిత్య కళ్యాణం.. పచ్చ తోరణంగా నడుస్తున్నాయి.

మోటారు స్పిరిట్ మరియు హైస్పీడ్ డీజిల్ సవరణా చట్టం-2017...అమ్మకం, పంపిణీ మరియు దుర్వినియోగాలను అరికట్టడానికి సవరణ చట్టం-2017 తీసుకువచ్చారు. దీని ప్రకారం ఇటువంటి కేటుగాళ్ళను బిఎన్ఎస్ చట్ట ప్రకారం మానవ ప్రాణాలకు హాని కలిగించే మండే పదార్థాలకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు చట్టంలోని సెక్షన్ 285 ప్రకారం నేరస్తులుగా శిక్ష విధించబడుతుందని చెబుతున్నారు. ఇటువంటి నకిలీ డీజిల్ చీకటి దందాగాడిని పోలీసులు పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలయాలు కిటకిట - శ్రావణ శుక్రవార ప్రభావం



కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : సిరులు కురిపించే లక్ష్మీదేవికి ప్రీతికరమైన రోజు శ్రావణమాసం మొదటి శుక్రవారం. దీంతో జిల్లావ్యాప్తంగా అన్ని ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. భారీ ఎత్తున భక్తులు ఆలయాలకు తరలివస్తున్నారు. లోవలోని తలంపులమ్మ, అన్నవరం సత్యనారాయణ స్వామి, పిఠాపురం పాదగయ, శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం, తాటిపర్తి అపర్ణాదేవి, కాకినాడలోని జగన్నాధపురం, గాంధీనగర్, వెంకట్ నగర్ వెంకటేశ్వర స్వామి, జగన్నాధపురం పార్థసారథి స్వామి, కరప వేణుగోపాలస్వామి, పుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి, పెద్దాపురం మరిడమ్మ, కాండ్రకోట నూకాలమ్మ, తొలి తిరుపతి శృంగార వల్లభ స్వామి, సామర్లకోట మాండవనారాయణస్వామి,సర్పవరం భావన్నారాయణ స్వామి మురమళ్ళ వీరేశ్వర స్వామి, అయినవిల్లి వినాయక స్వామి, వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాలకు వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు .కరప వేణుగోపాల స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ప్రతిరోజు ఉదయం వర్షం పడేది .అమ్మవారి మహత్య మహిమ .

ఈరోజు వర్షం లేకపోవడంతో పెద్ద ఎత్తున ఆలయాలకు వెళ్లే అవకాశం కలిగిందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషన్ మేడేపల్లి విజయరాజు, కాకినాడ, పెద్దాపురం ఇన్స్పెక్టర్లు వడ్డి ఫణీంద్రకుమార్, బాబు నాయుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అన్నవరం ఇంచార్జి ఈఓ రమేష్ బాబు, లోవ డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరాజు, మరిడమ్మ ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రామమోహనరావు, పాదగయ అసిస్టెంట్ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని, అయినవిల్లి అసిస్టెంట్ కమిషనర్ ఎం.సతీష్ రాజు, ఈవోలు సౌజన్య, సూర్యనారాయణ, వడ్డి శ్రీనివాసరావు, సత్యవాణి ,వడ్డాది సత్తిబాబు, కే.తిరుమల రవితేజ, జొన్నాడ భీమశేఖర్, చిట్టావజ్జల నాగ సుబ్రహ్మణ్య శ్రీనివాస్, బి.వి.వి.చౌదరి తదితరులు ఆలయాలలో ప్రసాద వితరణ చేశారు. ఏర్పాట్లు భక్తులకు సహకరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సహాయ కమిషనర్ మాచిరాజు లక్ష్మీనారాయణ కోనసీమలో పర్యటించి ఆలయాలను పరిశీలించారు.

పొలంబడి ద్వారా అవగాహన పెంపొందించుకోవాలి

ఏలేశ్వరం, మేజర్న్యూస్ : వ్యవసాయ అధికారులు నిర్వహించే పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు వేసే పంటలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర

సోమవారం నుండి సర్పంచుల శిక్షణా కార్యక్రమం - ఎంపిడిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లవరం మండలం లోని 21 గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు ఆగస్టు 12 నుండి 14 వరకు ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 9 నుండి సాయంత్రం 6 గం వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ, రికార్డ్స్ నిర్వహణ వంటి అంశాలపై రిసోర్స్ పర్సన్‌లు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణా కార్యక్రమం సర్పంచులు అందరూ విధిగా 3 రోజులూ హాజరు అయ్యేలా చూడాలని కార్యదర్శులను ఎంపిడిఓ ఆదేశించారు. శిక్షణవివరాలుట్రైనింగ్ మేనేజ్మెంట్ పోర్టల్‌లో నమోదు చేయాలని డిజిటల్ అసిస్టెంట్స్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏఓ బి.లక్ష్మణ రావు, కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారయణ, శ్రీనివాస్, రామచంద్రమూర్తి, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

జన్ మన్ యోజన సోలార్ పోస్టర్ ఆవిష్కరణ

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య చేతుల మీదుగా జన్ మన్ యోజన సోలార్ పోస్టర్ను ఎపిఈపీడిసిఎల్ ఎస్ఈ తిలక్ కుమార్ ఆవిష్కరించారు. ముంపు నాలుగు మండలాల్లో ఉన్న మొత్తం 94 మంది కొండ రెడ్లకు సోలార్ స్టాండ్ ప్యానల్స్ మరియు ఐదు బల్బులు, ఒక ఫ్యాన్, రెండు స్విచ్ బోర్డులు వారికి అందజేశారు. ఈ సందర్భంగా తిలక్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చింతూరు ఐటీడీఏ పరిధిలో మొట్టమొదటిసారిగా ప్రధానమంత్రి జన్ మన్ యోజన సోలార్ సెట్లను అందించడం జరిగిందని అన్నారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవ స్ఫూర్తితో ఆదివాసీలు పోరాటాలకు సిద్ధం కావాలి

- ఆదివాసి జేఏసీ నాయకులు పిలుపు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : గిరిజనుల హక్కులు చట్టాలు పటిష్టత కై ఆదివాసీ దినోత్సవ స్ఫూర్తితో ఆదివాసీలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆదివాసి జేఏసీ నాయకులు లోతా రామారావు,వంతు బాలకృష్ణ తదితరులు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజవొమ్మంగి ఆర్ అండ్‌బీ అతిథిగృహంవద్ద ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించారు.తొలిత ఆదివాసి జెండాను లోతా రామారావు వంతు బాలకృష్ణ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో వందలాదిమంది ఆదివాసీలు ప్రదర్శన నిర్వహించారు. జీవో నెంబర్ 3కి చట్టభద్రత కల్పించాలని, ఏజెన్సీలో నూరు శాతం ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలంటూ నినదించారు.అనంతరం లోతా రామారావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పలువురు ఆదివాసీ నేతలు కార్యక్రమం ను ఉద్దేశించి ప్రసంగించారు. జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ, లోతారామారావు, వజ్రపు అప్పారావు,బొడారపు కృష్ణ,తదితరులు మాట్లాడుతూ,ఆదివాసీల హక్కులు,గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించుకోని గిరిజన యువతకు గిరిజన చట్టాలు

హక్కులపైనఅవగాహనతప్పనిసరిగాఉండాలన్నారు.ఆదివాసీ దినోత్సవం అంటే పండగ కాదని ఆదివాసీ సమస్యలపై పోరాట దినమని,గిరిజన దినోత్సవం జరుపుకోవడం అంటే గిరిజనుల హక్కులను సమస్యలను పట్టించుకోకుండా కేవలం అడవి తల్లి విగ్రహానికి పూల దండలు వేసి,పాలాభిషేకం చేయడం కాదని గిరిజనుల అభ్యున్నతికి కావలసిన మార్పులు,తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడమన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసి హక్కులను,చట్టాలను పటిష్టంగా అమలు చేయడం,కాపాడే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో గిరిజనుల హక్కులు, చట్టాలు,పటిష్ట అమలుకై, జీవో నెంబర్ 3 చట్టబద్ధతకై, ఏజెన్సీలో నూరు శాతం ఉద్యోగాలు గిరిజనులకు దక్కే విధంగా భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఆదివాసీ నేతలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన ఆదివాసి సాంస్కృతి, సాంప్రదాయ నృత్యాలు,వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.సభా ప్రాంగణం ఆదివాసి చప్పట్లు, ఈలలతో దద్దరిల్లింది.,

ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తాము సూరిబాబు,సీహెచ్ నరేష్, ఈకా శ్రీను,డి పైడిమల్లు,ఎస్ అచ్చారావు,కె సూరిబాబు, జి పెద్దిరాజు,సిహెచ్ శివ,కె మురళీకృష్ణ,ఎస్ చంద్రుడు, జి రమణని,జి వెంకటలక్ష్మి విజ్యోతి,ఎస్‌లోవలక్ష్మి,ఏసుబ్బలక్ష్మి,ఎం ధనలక్ష్మి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు,ఉద్యోగ ఉపాధ్యాయ,ప్రజా సంఘాల నాయకులు, పలు పాఠశాలలవిద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

సామర్లకోట, మేజర్ న్యూస్: సామర్లకోట పట్టణంలో సామర్లకోట – కాకినాడ కెనాల్ రోడ్డులో శ్రీ స్వామివారి దేవస్థానం కి వెళ్ళు ఇనుప వంతెన వద్ద బస్ షెల్టర్ నిర్మాణ పనులకు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప శుక్రవారం ప్రారంభించారు. సామర్లకోట వాస్తవ్యులు అయిన దాత అంజినికుమార్ ఆర్థిక సహాయంతో నిర్మించ తలపెట్టిన ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ బస్ షెల్టర్ పనులను ఎమ్మెల్యే చినరాజప్ప కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక భీమేశ్వర ఆలయం పంచారామా క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందినందున మహా శివరాత్రి, కార్తీక మాసం వంటి ప్రముఖ ఉత్సవాలకు దూర ప్రాంతాలనుంచి సైతం భక్తులు రావడం జరిగితుందన్నారు. అలాంటి భక్తులు తిరిగి వారి గ్రామాలకు చేరుకునేందుకు ఈ బస్ షెల్టర్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. దీనిని నిర్మించేందుకు ముందుకు వచ్చిన దాత అంజనీ కుమార్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమం లో భీమేశ్వర ఆలయ కాయనిర్వాహనాధికారి బళ్ళ నీలకంఠం, దాత అంజనీ కుమార్ ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత కళాకారుల వస్త్ర ప్రదర్శన

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : దేశీ కళా అతెన్టిక్ లూమ్ ఆధ్వర్యంలో రాజమండ్రి లోని అల్ బ్యాంక్ కాలనీ, జవహర్లాల్ నెహ్రూ రోడ్డు లో గల జె.కె. గార్డెన్స్‌లో సిల్క్ ఇండియా హాండ్లూమ్ వస్త్ర ప్రదర్శన ఆగస్టు 9 నుంచి 13 వరకు కొనసాగుతుంది అని ఆర్గనైజర్ సతీష్ కుమార్ తెలిపారు. సిల్క్ ఇండియా ఎగ్జిబిషన్ యొక్క ప్రత్యేకత తెలుపుతూ చేనేత కళాకారులు ఎంతో శ్రమతో, నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఇండియా మొత్తం లోని 18 రాష్ట్రాల నుంచి రూపొందించిన ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి ప్రోత్సహించాలి అని కోరారు, చేనేత ఉత్పత్తులు బనారస్, బాగాల్పూరి, బెంగళూరు సిల్క్, మైసూర్ సిల్క్, పోచంపల్లి, లెనిన్ కాటన్, జంధని, తస్సర్ వంటివి సుమారు 50కి పైగా స్టాళ్లను ప్రదర్శిస్తునాము అని తెలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ

- మహేష్ బాబు జన్మదిన వేడుకలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సినీ హీరో సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలను పలు సేవా కార్యక్రమాలు ద్వారా చేపట్టారు. సామర్లకోట పట్టణంలో శుక్రవారం ఘనంగా పట్టణ కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. అనంతరం సిరి మానసిక దివ్యాంగుల పాఠశాలలో భారీ కేక్ కోసి, బిస్కెట్లు, పండ్లు, రొట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ బాబు ఫ్యాన్స్ నాయకులు మాట్లాడుతూ తమ హీరో మహేష్ బాబు పేద పిల్లలకు గుండె సంబంధిత శాస్త్ర చికిత్సలు అందిస్తూ ఎంతో సేవలు అందిస్తున్నారన్నారు. ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలలో రెండు గ్రామాలను దత్తతుగా తీసుకుని గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బడుగు శ్రీకాంత్, గుడాల శంకర్, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

గిరిజనులు రాజ్యాంగం కల్పించిన హక్కులను సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధి చెందాలి

- అడిషనల్ ఎస్పి జగదీష్ అడ్డహల్లి

- విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు బిస్కెట్లు రొట్టెలు, గ్రామస్తులకు దుప్పట్లు బిర్యాని, స్వీట్ హాట్ ప్యాకెట్లు పంపిణీ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : గిరిజనులు రాజ్యాంగం కల్పించిన హక్కులను సక్రమంగా వినియోగించుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడ్డ హల్లి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని. మండలంలోని దాక రాయి గ్రామం లో శుక్రవారం సాయంత్రం ఆదివాసి దినోత్సవం గిరిజనులతో జరుపుకోవడం జరిగింది. జిల్లా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అమిత్ బర్ధర్, ఆదేశాలు మేరకు గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ గిరిజన యువత ముక్యంగా క్రీడలతో పాటు చదువుపై ఆసక్తి పెంచుకొని మెరిట్ లో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని, తల్లిదండ్రులు ఈరోజుల్లో ప్రతి పిల్ల వాడిని చదివించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలు జోలికి వెళ్ళవద్దని, గంజాయి రవాణాని,వాడకాన్ని నిర్మూలించాలని దాని వలన కలిగేదుష్పరిణామాలను ఏ ఎస్ పి తెలియజేశారు. అనంతరంగ్రామస్తులకు దుప్పట్లు, బిరియాని పాకెట్స్, స్వీట్&హాట్ పాకెట్స్, పిల్లలకు బిస్కెట్స్, బ్రెడ్, పుస్తకాలు, పెన్నులు ఏ ఎస్ పిపంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు, రాజవొమ్మంగి, జడ్డంగి ఎస్సైలు ఎస్ వెంకయ్య, రఘునాథరావు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చేనేతలకు అండగా చంద్రన్న

- గ్రామ టిడిపి అధ్యక్షులు 'జల్దాని'

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేనేతలకు అనేక వరాలు కురిపించడం చాలా సంతోషమిచ్చిందని జి.రాగంపేట గ్రామ టిడిపి అధ్యక్షులు జల్దాని సుబ్రహ్మణ్యం (బాబీ) ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు రాయితీపై జిఎస్‌టిని తగ్గించే విధంగా కృషి చేస్తానని లేదా కట్టిన జిఎస్‌టిని తిరిగి చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలపడం పట్ల అభినందనీయమని, అలాగ్ త్రిఫ్ట్ ఫండ్ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వాటాను 8 శాతం నుండి 16 శాతానికి పెంచడానికి హామీ ఇవ్వడం పట్ల దీనికి సంబంధించి రూ.10 కోట్ల రూపాలయు వెచ్చిస్తామని సిఎం తెలిపారని, ఇళ్ళల్లో మగ్గం పెట్టుకుంటే వారికి అక్కడే మగ్గం ఏర్పాటు చేసుకునే విధంగా సహకారం అందిస్తామని, ఒకవేళ ఇంటిలో మగ్గం పెట్టుకునే వెసులుబాటు లేకపోతే ఆయా ప్రాంతంలో 5 ఎకరాల భూమి తీసుకుని, సామూహిక మగ్గాల ఏర్పాటుకు కృషి చేస్తామని సిఎం చంద్రబాబు తెలపడం పట్ల బాబీ ఆనందం వ్యక్తం చేసారు. గృహ నిర్మాణం క్రింద రూ.4,30,000/- లు ఇవ్వడం పట్ల చేనేత కార్మికులకు మగ్గం ఏర్పాటు చేసుకోవడానికి రూ.50వేలు అదనంగా అందిస్తామని సిఎం చంద్రబాబు తెలపడం పట్ల చేనేత కార్మికులకు మంచి రోజులు వచ్చాయని జల్దాని బాబీ ఆనందం వ్యక్తం చేసారు.

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనుల నిరసన

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండలం మర్రివీడు పంచాయితీ పరిమితడక గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకత్వంలో పక్కతి కొమ్మలతో నిరసతెలుపుతూ రోడ్డుపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకుడు సాబే కొమ్మయ్య మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీల దినోత్సవం అంటే గిరిపుత్రుల దేశవ్యాప్తంగా ప్రభుత్వం గిరిజనులను గుర్తించిన రోజుగా జరుపుకుంటున్న దినోత్సవం. నేటికీ ఆగస్టు 9 ఆదివాసీల దినోత్సవం సాక్షిగా చెప్పుకోవలసిన సంఘటనలు మనకు మన్యంలో చాలా ఉన్నాయి. లక్షలాది కోట్ల రూపాయలు ఆదివాసీలకు సంక్షేమ అభివృద్ధి నిధులు విడుదల చేస్తున్నామంటూ కేంద్ర పాలక ప్రభుత్వాలు ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం నాడు గొప్పలు చెప్పడం తప్ప అభివృద్ధికి గిరి పుత్రులు నోచుకోవడం లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో విలువైన బాక్సింగ్ లాటరైట్ కనీజ సంపద పై కార్పొరేట్ల కన్ను పడిందని ఆ సంపదను దోసుకుపోవడానికి అభివృద్ధి పేరుతో రోడ్లు వేయడం తప్ప మరొక అభివృద్ధి కాదన్నారు. ప్రతి సంవత్సరం మన్యంలో గిరి పుత్రులు. మారుమూల గ్రామాల నుండి నదులు దాటుకుంటూ వైద్యం కోసం రావడం దారిలో ప్రాణాలు వదలడం జరుగుతూనే ఉంది కానీ. ఈ విషయాలు పాలకులు చూస్తానే ఉంటారు. త్రాగునీరు పరిశుభ్రత లేక. మలేరియా డెంగ్యూ అనేక విషపూరితమైన రోగాలతో వర్షాకాల సమయంలో ఇబ్బందులతో గిరి పుత్రులు పడుతున్న బాధలో ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు . ఆదిమ సమాజంమొదట గిరిపుత్రుల నుండే ప్రారంభమైంది కానీ అణచివేయబడ్డ వర్గం అంటే అమాయక గిరిజనులే వారి కోసం .త్యాగాలు చేస్తున్న ఎందరో అమరవీరులకు రుణపడి ఉంటామనీ వారి త్యాగాలు వృధాగా పోవంటూ. పరిమితడక గ్రామంలో సిపిఐ (ఎంఎల్)ఆదివాసి గిరిజన సంఘం నాయకత్వంలో గిరిజనులు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ సందర్భంగా రోడ్డుపై తమ నిరసన రూపంలో తెలియజేయడమైనది. మేము చేసుకున్న తప్పేంటి.

మా మైదాన ప్రాంత గిరిజనులకు నాన్ షెడ్యూల్ ఆదివాసి గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్లో కి చేర్చమని ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికీ. ప్రభుత్వాలు పట్టించుకోలేదు మైదాన ప్రాంతాల గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్లో చేర్పించినప్పుడే నిజమైన ఆదివాసి దినోత్సవం అంటూ వారు నిరసన తెలిపారు. ఆదివాసి భూములకు అడవులకు రక్షణ లేకుండా పోయింది నాన్ ట్రైబ్స్ పెత్తందారి ఆధిపత్యం లో గిరిజన బతుకులు నడుస్తున్నాయి మైనింగ్ మాఫియా. నల్ల క్వారీలు అనేకమైనవి గిరిజనుల బినామీ పేర్లతో దళారులు వేలాది కోట్ల రూపాయలు లూటీ చేస్తున్నారన్నారు. నేటికీ ఈ సంఘటనలో జరుగుతూనే ఉన్నాయి ఉదాహరణకు. ఏలేశ్వరం ప్రత్తిపాడు రౌతులపూడి శంఖవరం అడ్డతీగల మండలాలలో నల్ల క్వారీలు పర్మిషన్స్ లేకుండా అక్రమ బ్లాస్టింగులు పెట్టి పచ్చని అడవి తల్లిని ఎడారి చేస్తూ ప్రభుత్వ సంపదను దోపిడి చేస్తున్నారు అంటూ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సోమల కుశల నాగులపల్లి అర్జునుడు సాబే హమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి సంకురు గజ్జల రాంబాబు మూలపత్తి రామకృష్ణ సూపర్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన వీరాభిమాని రంకిరెడ్డి ప్రసాద్‌కు సముచిత గౌరవం కల్పిస్తాం

- మంత్రి కందుల దుర్గేష్

పెరవలి, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ కోసం గత పది సంవత్సరాలుగా చిన్నచిన్న కుటుంబాలకు చెందిన వారు సర్వస్వం ధారపోసి పార్టీని బ్రతికించుకున్నారని అటువంటి వారి కోవకు చెందిన వారే కానూరు గ్రామానికి చెందిన రంకిరెడ్డిప్రసాద్ అని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామానికి ఆగస్టు 8వ తేదీ సీసీ రోడ్ల శంకుస్థాపన నిమిత్తం వచ్చిన మంత్రి దుర్గేష్ జనసేన వీరాభిమాని రంకిరెడ్డి ప్రసాద్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి వారిని అభినందించారు. ఏ పార్టీకైనా ఇటువంటివారు అవసరం చాలా ఉందని అధికారం వచ్చాక చాలామంది వస్తారని కానీ జనసేన పార్టీ పెట్టినప్పటి నుండి పది సంవత్సరాలు పాటు ఆర్థికంగా అంతంత మాత్రమే అయిన కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీఅలుపెరగని పోరాటం చేసే జనసేన అధికారంలోకి రావడానికి కృషి చేసిన రంకిరెడ్డి ప్రసాద్ సేవలు వినియోగించుకుంటామని ఆయనకు ఎల్లవేళలా జనసేన పార్టీ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం జిల్లా అధ్యక్షులు రామ్ కుమార్

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రజల ఇబ్బందులను పరిష్కరించే విషయంలో భాగస్వాములు అవుతూ క్షేత్రస్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ పిలుపునిచ్చారు. సామర్లకోట పట్టణంలో ఏలేటి రమేశ్ ఆధ్వర్యంలో పార్టీ నూతన కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. జిల్లాలో 31 మండలాల్లో పార్టీ కార్యాలయాలు ఉండగా సామర్లకోట కార్యాలయం ఒక ప్రత్యేకతను సంతరించు కున్నదన్నారు. అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే చిన రాజప్ప నియోజక వర్గంలో ఉన్నందున రానున్న రోజుల్లో పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే వెంటవుండి ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. తద్వారా ప్రజల్లో బీజేపీ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో తొలుత పార్టీ కార్యాలయాన్ని ఆయన రిబ్బను కత్తిరించి ప్రాతంభించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మున్సిపల్ కౌన్సిలర్ చాంబార్ మాజీ అధ్యక్షులు గోరకపూడి చిన్నయ్య దొర, పెద్దాపురం నియోజకవర్గం ఇంచార్జి కొక్కిలిగడ్డ గంగరాజు, సీనియర్ నాయకులు సుంకవిల్లి బాపిరాజు, పట్టణ అధ్యక్షులు కాటంరెడ్డి ఏడుకొండలు, పెద్దాపురం అధ్యక్షులు అల్లు ప్రసాద్, పెద్దాపురం రూరల్ అధ్యక్షులు పోతుల వీర ప్రభాకర్, సామర్లకోట రూరల్ అధ్యక్షులు తాలాటం గంగబాబు, ప్రధాన కార్యదర్శి ఏలేటి రమేష్, నాయకులు కరెడ్ల దేవి, విజ్జు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

పెరవలి తాసిల్దార్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన అచ్యుత కుమారి

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల తాసిల్దార్‌గా డి.అచ్యుతకుమారి ఆగస్టు 9వ తేదీ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా నుండి కుక్కునూరు మండలానికి వెళ్లిన తాసిల్దార్ డి అచ్చుతకుమారి తిరిగి తమ సొంత జిల్లాకు జరిగిన బదిలీల్లో భాగంగా పెరవలి మండల తహసిల్దార్ గా బదిలీపై వచ్చారు. నూతన తాసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డి అచ్యుత్ కుమార్ కి తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది వీఆర్వోలు వీఆర్ఏలు పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు ఇన్చార్జి తహసిల్దార్ గా పనిచేసిన డిటి ఏ కనకదుర్గ ఆర్ఐ పులిదిండి పావని సివిల్ సప్లై డిటి సుధీర్ రెడ్డి రీసర్వే డిటి సన్నీ బాబు మండల సర్వేయర్ గోపాలకృష్ణ ఏఎస్ఓ తానంకి వెంకటేశ్వరరావు వీఆర్వోలు సొంగరాజు, పాలపర్తి వెంకటేశ్వరరావు, బట్టు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, సుబ్బారావు, రవికుమార్, తోపాటు వీఆర్వోలు వీఆర్ఏలు ఇతర సిబ్బంది పాల్గొని నూతన తాసిల్దార్ అచ్యుత కుమారిను అభినందించారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శర్మ, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

గోమాతను అందరూ పూజించాలి : డా. చప్పిడి

- ఆలయ అభివృద్ధికి సహకరిస్తా : యనమల రాజేష్

తొండంగి, మేజర్ న్యూస్ : ఎ.కొత్తపల్లి శ్రీ భువనేశ్వరి సహిత విజయేస్వర స్వామి వార్ల కదంబ వనవాసిని సంస్థానం నందు నూతనంగా నిర్మించిన గోశాల ప్రారంభిత్సవానికి ముఖ్య అతిథిగా యనమలరాజేష్,విశిష్ట అతిథిగా డా.చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో ఈ ఆలయం ఏంతో మహిమాన్మితమైన క్షేత్రం అని ఎటువంటి నిధులు లేకపోయినా ఇక్కడ ఆధ్యాత్మికంగా, నిత్యాన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం చాలా గొప్పవిషయం అన్నారు ఆలయ అభివృద్ధికి ఎటువంటి సహాయం కావాలన్నా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డా. చప్పిడి మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన గోశాల అత్యద్భుతంగా ఉందని ఇక్కడ కాసేపు గడిపితే మనసు ఏంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.ఆలయ నిర్వాహకులు గంగాధర్ (భూమనంద భారతి) మాట్లాడుతూ ఈ ఆలయాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రంగా కీర్తి దిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు. గోవు మనకు అమ్మ వంటిదని గోవుల సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, గోమాతను అందరూ పూజించాలని అన్నారు.డా. చప్పిడి కాపగంటి సతీష్ కుమార్, సతీమణి లక్ష్మి కళ్యాణి గోశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అతిథుల చేతులుమీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆలయ అవసరాలకోసం కొనుగోలు చేసిన నూతన బొలెరో వాహనానికి యనమల రాజేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఆదిసూర్యనారాయణ, వనపర్తి రాజా ప్రసాద్, వనపర్తి రాజబాబు, పల్లా అప్పారావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా జె.వెంకటేశ్వరి బాధ్యతల స్వీకరణ

అంబాజీపేట, మేజర్ న్యూస్ : స్థానిక మండల తహసీల్దార్ గా జె.వెంకటేశ్వరి ఉద్యోగ బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. ఎన్నికలకు ముందు సాధారణ బదిలీలో భాగంగా ఉప్పలగుప్తం తహసీల్దార్ విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరి పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో విధులు నిర్వహించారు. ఎన్నికలు అనంతరం సాధారణ బదిలీలో భాగంగా అంబాజీపేట తహసీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరి స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో ప్రజలకు మెరుగైన సేవలందిస్తానన్నారు.

రావులపాలెం రూరల్ సీఐగా విద్యాసాగర్ బాధ్యతలు

రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సిహెచ్ విద్యాసాగర్ నియమితులయ్యారు. ఆయన శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో గల గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

అలాగే యువత గంజాయి మత్తు బారినపడి చెడు వ్యసనాలకు బానిసవుతున్నారని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారు మంచి మార్గంలో నడిచేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆదివాసీలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

– గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులులోతా రామారావు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీ యువతకుఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా నైపుణ్య శిక్షణ ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు కోరారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఆదివాసి జేఏసి, గిరిజన సంఘం, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఆదివాసి జండా ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి ప్రధాన రహదారిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో వక్తలు ప్రసంగించారు. ప్రపంచంలో 40 కోట్ల మంది ఆదివాసీలు నివసిస్తున్నారన్నారు.

షెడ్యూల్ ఏరియాలో సహజ వనరులైన గాలి,నీరు, పర్వతాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో ఇప్పటికీ తాగునీరు సదుపాయం లేక కొండ కాలువలు, చలములలో నీరు త్రాగి గిరిజనులు అనారోగ్య పాలవుతున్నారు అన్నారు. అలానే సరైన రహదారి సదుపాయం లేక అత్యవసర పరిస్థితుల్లో గిరిజనులను డోలి సహాయంతో పొంగుతున్న కాలువలు దాటిహాస్పిటల్కు తీసుకెళ్లాల్సి వస్తుందని, ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి అనిఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామం నుండి

మండలానికి మండలం నుండి నియోజకవర్గానికి లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనుడు మండల కార్యాలయానికి రావాలంటే ఫారెస్ట్ అభ్యంతరాల వల్ల రహదారులు ఏర్పాటు చేయలేక పోతున్నారన్నారు. ఎస్టి వర్గీకరణ జరిగితే ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనుడికి ఒకటి రెండు శాతం రిజర్వేషన్ మాత్రమే ఉంటుందని మైదాన ప్రాంత ఎరుకలు, లంబాడీలు ప్రయోజనం పొందుతారని అందువలనే ఆదివాసీలు అంతా కలిసికట్టుగా ఉండి పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, స్థానిక సీఐ ఎన్ సన్యాసినాయుడు, ఎంపీడీవో యాదగిరిశ్వరరావు, ఎంపీపీ వెంకటలక్ష్మి, జడ్పిటిసి జ్యోతి, గ్రామ సర్పంచ్ రమణి, నాయకులు పెద్దిరాజు,కొంగర మురళీకృష్ణ, సుబ్బలక్ష్మి, సిహెచ్ శివ, వజ్రపు అప్పా రావు, సూరిబాబు, జగన్నాథం తదితరులు కార్యక్రమంను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం రామారావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల తర్వాత ప్రభుత్వం ఆదివాసీ దినోత్సవం జరపడం ఆనందదాయకమని, ఆదివాసీ దినోత్సవం అధికారికంగా ప్రకటించి ఆరోజు మిగతా దినోత్సవం మాదిరిగానే సెలవు ప్రకటించాలని రామారావు కోరారు. ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసి హక్కులు చట్టాలు ఏమైతే ఉన్నవో వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికలుముందు ఇచ్చిన జీవో నెంబర్ 3 చట్ట భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఆదివాసులు గొడుగు కింద ఉన్న వన్ ఆఫ్ 70 చట్టం, పీసా చట్టం గాని ప్రభుత్వము, ప్రభుత్వఅధికారులు చోద్యం చూస్తున్నారు తప్పఅమలు చేయట్లేదని తద్వారా ఆదివాసులు మనుగడ దెబ్బతిని యువత రోడ్డున పడుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు పెట్టాలి, ఉద్యోగులకు నైపుణ్యత కోసం కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. అలానే ఆదివాసీ యువతకు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఖండవల్లి నెంబర్ త్రీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా విప్పర్తి నాగమణి

పెరవలి, మేజర్ న్యూస్ : ఖండవల్లి గ్రామంలో ఎంపిపి నేం 3 స్కూల్ నందు ఆగస్టు ఎనిమిదో తేదీ గురువారం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ చైర్మన్ గా విప్పర్తి నాగమణి ని నియమించడం జరిగింది. వైస్ చైర్మన్ తలకొండఅమ్మోరుని నియమిం చడం జరిగింది ఈ మీటింగ్ నిమిత్తం పాల్గొన్నవారు స్కూలు ఉపాధ్యాయులు పిల్లలు వారి తల్లిదండ్రులు గ్రామ పెద్దలు జనసేన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న కమీషనర్ పద్మావతి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శర్మ, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీఓకి వినతి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, వడ్లమూరు రోడ్డులో ఉన్న అపెక్స్ రొయ్యల పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు డిమాండ్ చేసింది. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తున్న మహిళా కార్మికుల తరపున మద్దతు తెలుపుతూ గేటు ముందు నిరసన తెలియజేసి కార్మికుల సమస్యలపై తక్షణం స్పందించాలని పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు రూ.333/– లు వేతనం ఇస్తున్నారని, మహిళా కార్మికులు రూ.400 పెంచాలని కోరతున్నారని తెలిపారు. అధికారులు వచ్చినపుడు పరిశీలనలో రోజుకు రూ.600/– వేతనం ఇస్తున్నట్లు, గుడ్లు, పాలు ఇస్తున్నట్లు యాజమాన్యం చెబుతుందని, ఇది నిజం కాదని, కనీస వేతనం రూ.600 ఇవ్వాలని, వారు డిమాండ్ చేశారు. పనిగంటలు అదనంగా చేస్తే దానికి డబ్బులు ఇవ్వకుండా సెలవుల పేరుతో కట్ చేస్తున్నారని, పి.ఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు గడిగట్ల సత్తిబాబు, వి.సత్యనారాయణ, కూనిరెడ్డి అప్పన్న, డి.కృష్ణ, ఎన్.సూరిబాబు, ఎస్.శ్రీనివాస్, అరుణ్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

దాత సహాయంతో సత్యదేవుని ధ్వజస్తంభానికి బంగారు తాపడం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో 22వ తేదీన నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట గావించారు.ప్రతిష్ట గావించిన నూతన ధ్వజస్తంభానికి రాగి రేకులపై బంగారు పూత పూయించిన కవచాలను గురువారం ధ్వజ స్తంభానికి వివిధ రకముల పుష్పములతో అలంకరించారు. ముందుగా 300 కిలోలు రాగితో తయారుచేసిన కవచాలకు 1800 గ్రాములు బంగారంతో పూత పూయించడం జరిగింది. దాదాపు కోటిన్నరతో నెల్లూరుకు చెందిన దాత సహకారంతో ధ్వజస్తంభం స్వర్ణకాంతులతో దగదగా మెరిసిపోతుంది. మొదటి శ్రావణ శుక్రవారం ఉదయం 9:30 నిమిషాలకు నూతన ధ్వజస్తంభానికి వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు, విగ్నేశ్వర పూజ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి, దాత కూడా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తదనంతరం 10:20 నిమిషాలకు కొబ్బరికాయ కొట్టి ప్రదక్షిణలు గావించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆల య ప్రధాన అర్చకుడు, అర్చకులు, భక్తులు, దేవ స్థానం ఇంచార్జ్ ఈ వో రమేష్ బాబు, ఆలయ ఏఈవో వెంకట కృష్ణా రావు, పిఆర్ఓ విభాగంగణపతి, ,దేవస్థానంఅధికారులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించాలి

– విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆందోళన

పిఠాపురం,మేజర్న్యూస్ :పొరుగున ఉన్న బంగ్లాదేశ్ హింస, అరాచకాలతో అట్టుడుకుతోందని విశ్వ హిందూ పరిషత్ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువుల పరిస్థితి దయనీయంగా మారిందని, బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పట్టుకొని కాలం వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. శుక్రవారం మధ్యాహ్నం పిఠాపురం బంగారమ్మ సర్కిల్ దగ్గర విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ వెంకటేశ్వరరావు, బిజేపి గండి కొండలరావు, దాట్ల సూర్య నారాయణ రాజు, విలేకరులతో మాట్లాడారు. బంగ్లాదేశ్ ప్రజల చేత ఎన్నికైన ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా చేసి, దేశం విడిచిపెట్టిన తరువాత, అరాచక శక్తులు ఆధిపత్యం చలాయిస్తున్నాయని విమర్శించారు. శాంతిభద్రతలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, అస్తవ్యస్తమైన ఈ పరిస్థితిలో అతివాద జిహాదీ శక్తులు అక్కడి మైనారిటీ వర్గం హిందూ సమాజంపై పెద్ద ఎత్తున విరుచుకు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాలు, మతపరమైన స్థలాలు, వ్యాపార సంస్థలు, హిందూ మైనారిటీల ఇళ్లు దెబ్బతిన్నాయని విశ్వహిందూ పరిషత్ నేతలు తెలిపారు. బంగ్లాదేశ్‌లోని ప్రతి జిల్లాలో ఈ దారుణమైన చర్య జరుగుతున్నట్లు వివరించారు. చివరకు హిందూ శ్మశాన వాటికలను కూడా జిహాది శక్తులు ధ్వంసం చేసాయని, ఆలయాలు భారీగా దెబ్బతిన్నాయని, భారత్ నుంచి విడిపోయిన సమయంలో బంగ్లాదేశ్‌లో 32% ఉన్న హిందువులు.. ఇప్పుడు 8% కంటే తక్కువగా ఉన్నారని, వారు కూడా నిరంతరం జిహాదీ మూకల దౌర్జన్యాలకు గురవుతూనే ఉన్నారని తీవ్ర ఆవేదన చెందారు. బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కరువైందని, మానవ హక్కులు హరించి వేస్తున్నారన్నారని విమర్శించారు. అయినా వీటి గురించి లౌకికవాద శక్తులు స్పందించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల రక్షణ కోసం సభ్య సమాజం స్పందించాలన్నారు. వారి రక్షణ కోసం భారత ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నేతలు కోరారు. ఈ క్లిష్ట పరిస్థితిని సద్వినియోగం చేసుకుని, జిహాదీలు సరిహద్దు దాటి భారత్ లో చొరబడేందుకు పెద్దఎత్తున ప్రయత్నం చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. భారత భద్రతా దళాలు సరిహద్దులో కట్టుదిట్టమైన నిఘా పెంచి, ఎలాంటి ఆక్రమణలకు అనుమతించకుండా చర్యలు చేపట్టాలని, బంగ్లాదేశ్‌లో వీలైనంత త్వరగా ప్రజాస్వామ్య, లౌకిక ప్రభుత్వం తిరిగి ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కృష్ణమాచార్యులు, సురేంద్ర దత్త, కోటేశ్వరరావు,శ్యామ్, కొండేపూడి శివ, సత్తిబాబు, ఈశ్వర్రావు, రమణ, మహిళా శక్తి మాతృమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

– ఎమ్మెల్యే చినరాజప్ప

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : దివ్యాంగుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురం పట్టణంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ సెంటర్‌లోని అంబేద్కర్ భవన్‌లో విభిన్న ప్రతిభావంతుల దివ్యాంగుల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయసంస్థ ఆధ్వర్యంలోఅన్ని నియోజకవర్గాలలో దివ్యాంగులకు వారికి ఉపయోగపడే ఉపకరణాలు ఉచితంగా సరఫరా చేయు కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున అర్హులైన దివ్యాంగులు ఈ శిబిరం నందు పేర్లు నమోదు చేసుకుని, ఉపకరణములు పొందాలని ఆయన తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు పి.నారాయణమూర్తి మాట్లాడుతూ కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎ.ఎల్.ఐ.ఎం.సి. సంస్థ సౌజన్యంతో జిల్లాలో గల అన్ని నియోజకవర్గాలలో ఉన్న దివ్యాంగులందరికి వారికి ఉపయోగపడు ఉపకరణములు ఉచితంగా అందజేయబడునని ఆయన తెలిపారు. మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, ఎంపిడిఓ ఎం.ఉషారాణిలు తెలుపుతూ ఈ శిబిరం నందు సుమారు 400 మంది దివ్యాంఉలు హాజరయ్యారని, (వీరిలో 195 మందికి) బ్యాటరి ఛార్జింగ్ సైకిళ్ళు, మూడు చక్రాల సైకిళ్ళు, వీల్ ఛైర్స్, చంక కర్రలు, శ్రవణ యంత్రాలు, కృత్రిమ అవయవాలు, కాలిపర్స్, బ్లైండ్ స్టిక్స్, వాకింగ్ స్టిక్స్, బస్‌పాస్‌లకు సంబంధించి సుమారు 195 మంది నమోదు చేయించుకున్నారని, ఈ శిబిరం నందు బస్‌పాస్‌లు 57మందికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, పలువురు కూటమి నాయకులు, సామర్లకోట ఎంపిడిఓ, సామర్లకోట మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, మండల పరిషత్ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, జగన్నాధరావు, ఇఓ & పిఆర్‌డి బి.బి.వి.వి.రమణ, పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను గిరిజనులు వినియోగించుకోవాలి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను గిరిజనులు సక్రమంగా వినియోగించుకోవాలని రంపచోడవరం సిఐ వాసా వెంకటేశ్వరరావు సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ ఆదేశాలు మేరకు రంపచోడవరం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జగదీశ్ హడహల్లి సూచనల మేరకు రంపచోడవరం సిఐ వాసా వెంకటేశ్వర రావు, ఎస్ఐ మోహన్ కుమార్ ముఖ్య అతిథులుగా రంప గ్రామంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. రంపచోడవరం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని రంప గ్రామం సందర్శించి ఆదివాసీ దినోత్సవంను గిరిజనులుతో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు వారికీ రాజ్యాంగం ద్వారా సంక్రమించే హక్కులను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని, యువత ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని, ప్రతీ పిల్లవాడిని చదివించాలని, యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలు జోలికి వెళ్ళవద్దని, గంజాయి రవాణా, వాడకాన్ని నిర్మూలించాలని అలాగే దాని వలన కలిగే దుష్పరిణామాలను తెలియజేసారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు ఐటీడీఏలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చింతూరు ప్రధాన కోడలిలోని ఆదివాసి అమరవీరులైన గంటన్న దొర, మల్లు దొర, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య ఏఎస్‌పి రాహుల్ మీనా, జడ్పిటిసి చర్ల మురళి, ఎంపీపీ సవరం అమల చేతుల మీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తర్వాత గిరిజన ఆదివాసి సంఘం, ఆదివాసి సంఘాల జండాలను ఎగరవేశారు. అక్కడి నుండి నేరుగా ఎస్టీ కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైనారు. అనంతరం ఏపీ ఆర్ పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద వివిధ గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఆదివాసి విద్యార్థిని విద్యార్థులకు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య మాట్లాడుతూ ఐటీడీఏ ల ద్వారా గిరిజన సంఘాల ప్రాంతాల అభివృద్ధికి తీసుకుంటున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఐటీడీఏ ల ద్వారా ఉన్నత చదువులు చదువుకొని విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న గిరిజన ఉద్యోగులు, విద్యార్థులు ఒక్కొక్కరు ఒక ఐదుగురు విద్యార్థులను ఉన్నత చదువులు తరలించడానికి శ్రీకారం చుట్టాలని, సోడే దివ్య ను ఆదర్శంగా తీసుకోవాలని, ఐటిడిఏ సహకారంతో ఎంబిబిఎస్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రతి విద్యార్థి కష్టపడి క్రమశిక్షణతో చదువుకోవాలని, విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులు కూడా గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పి రాహుల్ మీనా, చింతూరు సిఐ గజేందర్, డీఎఫ్ఓ భవిత, ఎంపీడీవో రవి, జడ్పిటిసి చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, టిడిపి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, సోడి మధు, ఆదివాసీ నాయకులు జల్లినరేష్, కుంజ శ్రీను, సోడి నారాయణ, తిమ్మ సాయి, కురసం సుబ్బారావు, సోడే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

– లచ్చిగూడెం గ్రామంలో గిరిజనులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసిన ఏఎస్‌పి రాహుల్ మీనా

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలంలోని లచ్చిగూడెం గ్రామాన్ని శుక్రవారం ఏఎస్‌పి రాహుల్ మీనా సందర్శించి లచ్చిగూడెం గ్రామ ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పోలీస్‌శాఖ ఎటువంటి సహాయం అందించాలో సంపూర్ణంగా అందించే ప్రయత్నం చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. గంజాయి పంట పండించడం రవాణా చేయడం గంజాయి తాగడం నేరమని, గంజాయి కేసుల్లో ఇరుక్కుని యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం గ్రామస్తులకు దుప్పట్లు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గజేంద్ర కుమార్, చింతూరు ఎస్ఐ శ్రీనివాస్, డొంకరాయి ఎస్ఐ శివకుమార్ పాల్గొన్నారు.

విజయనగరం కలెక్టర్ పుట్టినరోజు వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధులకు పండ్లు, ఆహారం పంపిణీ చేశారు. ఆయన గతంలో కాకినాడ ఆర్డిఓగా సుదీర్ఘకాలం పనిచేశారు. ఆయన అభిమానుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కరప మండలం నడకుదురు గ్రామంలోని జనావళి అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఆయన పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. వృద్ధులు ఆయనను ఆశీర్వదించారు. గతంలో ఆర్డిఓ హోదాలో ఆయన పలు దఫాలు ఈ ఆశ్రమాన్ని సందర్శించి వారికి పలు సేవలు చేసేవారు. వారి ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ చిన్నపాపరావు, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు డి.సాంబశివరావు, చాగంటిపాటి వీరవెంకట సత్యనారాయణ, పెద్దింటి గోపాలకృష్ణ, విలపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాతంగిలో ఫ్యామిలీ వైద్యం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని వాతంగి గ్రామంలో ఫ్యామిలీ వైద్య చికిత్సలు శుక్రవారం అందజేశారు. జడ్డంగి పీహెచ్సీ వైద్యాధికారి యామిని ప్రియా 66 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలు తున్న తరుణంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీరు తాగాలి అన్నారు.. ప్రతి ఒక్కరు షుగర్ టెస్ట్‌లు, బ్లడ్ టెస్ట్‌లు చేయించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లీలావతి, ఎం ఎల్ హెచ్ పి లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శామ్యూల్, 104 డీఈఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు, ఆశా వర్కర్ చంద్రకళ వైద్య సేవలు అందించారు.

రోడ్డుపై భారీ గుంత.. జర చూడండి సారు..

– ఇప్పటికే ముగ్గురికి ప్రమాదం గాయాలు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు సెంటర్లో నిడదవోలు నరసాపురం రహదారి పై భారీ గుంత ఏర్పడింది. రోడ్డు ఉపరితలం నుండి లోపలకు సుమారు మూడు అడుగులు మేర గుంత ఏర్పడటంతో వాహనదారులు ఎక్కడ ప్రమాదాలకు గురి అవుతారో అని అటుగా వెళుతున్న వాహనదారులు సదరు గుంతలో కర్రలు చెట్టుకొమ్మలు ఉంచి వాహనదారులను అలర్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ముగ్గురు మోటార్ సైకిల్ లిస్టులు ఒక ఆటో ఈ గొయ్యి బారిన పడి ప్రమాదం జరిగినట్లు ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలియజేస్తు న్నారు. విపరీతమైన రద్దీ ఉండే ఈ రహదారిపై రాత్రి సమయాల్లో ఏదైనా జరగకూడనిది జరుగుతే బాధ్యత ఎవరిది అని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు గుంతకు మరమ్మత్తులు చేయించవలసిందిగా కోరుతున్నారు.